ప్రజాశక్తి





శనివారం 16 నవంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా



రంగుల హరివిల్లు..!
రెక్కలు విచ్చుకున్న చిన్నారులు..!!

కోలాహలంగా అమరావతి బాలోత్సవ్ 7వ పిల్లల పండుగ ప్రారంభం

సిద్ధార్థ అకాడమీ ఆవరణ శుక్రవారం రంగుల హరివిల్లును తలపించింది. రకరకాల దుస్తులు, రంగురంగుల అలంకరణతో ఆ ప్రాంగణం ఇంద్ర ధనస్సును ఆవిష్కరించినట్లనిపించింది.! విశాలమైన ప్రాంగణంలో ఎటుచూసినా కోలాహలం నెలకొంది. శుక్రవారం ప్రారంభమైన అమరావతి బాలోత్సవ్ 7వ పిల్లల పండుగ కోలాహలంతో నిండిపోయింది. సాంస్కతిక పోటీలు, వక్తృత్వం, రచన, మట్టితో బొమ్మల తయారీ, హరికథలు, జానపద, పాశ్చాత్య నృత్యాలు, సాంప్రదాయ భరత నాట్యాలు, వినూత్నమైన కళా రూపాల ప్రదర్శనలతో పిల్లలు రెక్కలు విచ్చుకున్న పక్షుల్లా విహరించారు. ప్రాంగణంలో నెలకొన్న వాతావరణంతో ప్రతి ఒక్కరిలో ఏదో తెలియని అనుభూతి కలిగింది. బాలోత్సవం మొదటి రోజున కనిపించిన అపురూప దశ్యాలు అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. వందలాది పాఠశాలల నుంచి వచ్చిన వేలాది మంది విద్యార్థులు పిల్లల పండుగలో భాగస్వాములయ్యారు.



(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)



వ్యాసరచనలో...



కళాప్రదర్శనలో..



జానపద నృత్యంలో



మట్టిబొమ్మల తయారీలో



కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గిరిజనుల అభ్యున్నతికి కృషి

కేంద్ర మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి - విజయవాడ : గిరిజనుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర గ్రామీణాభివద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. వచ్చే అయిదేళ్లలో రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దష్టిసారించనున్నట్లు చెప్పారు. ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి, జన్ జాతీయ గౌరవ దినోత్సవం, గిరిజన స్వాభిమాన ఉత్సవాలు-2024ను కేంద్ర మంత్రి పెమ్మసాని... రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, గిరిజన సంఘాల నేతలు తదితరులతో కలిసి శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రారంభించారు. గిరిజనుల సంప్రదాయ నత్యం థింసాతో అతిథులకు గిరిజన మహిళలు స్వాగతం పలికారు. అనంతరం పెమ్మసాని గిరిజన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. భగవాన్ బిర్సా ముండాతో పాటు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వంటి గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు

(మిగతా 2లో)

గ్రంథాలయ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం

- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ : గ్రంథాలయ వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చే దిశగా తన ప్రస్థానం మొదలుపెడతానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నవమల్లెతీగ మాసపత్రిక-కామ్రేడ్ జిఆర్కె-పోలవరపు సాంస్కతిక సమితి ఆధ్వర్యంలో బందరురోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సాయంత్రం 5 గంటలకు మంజు యనమదల రచించిన 'జీవన మంజూష' వ్యాససంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిధిగా వచ్చిన ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ-గ్రంథాలయ వ్యవస్థను మూడు నెలల్లో గాడిలో పెడతానని... ప్రభుత్వ పెద్దలు నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన విశ్రాంత ఐఎఎస్ ఆఫీసర్, కష్ణాజిల్లా పూర్వ కలెక్టర్, రచయిత ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ - సమాజాన్ని చదివిన రచయితల రచనలు ఎప్పటికీ సజీవంగా వుంటాయన్నారు. మంజు యనమదల రాసిన ఈ పుస్తకంలోని వ్యాసాలన్నీ ఆ కోవకు చెందినవేనన్నారు. అతిథులుగా హాజరైన సుప్రసిద్ధ రచయిత డా. యం. ప్రభాకర్ మాట్లాడుతూ మనిషిలో ఉన్నటువంటి మంచితనం వెలికి తీయాలంటే ఇలాంటి మంచి పుస్తకాలు

(మిగతా 2లో)



కిటకిటలాడుతున్న మంగినపూడి బీచ్: పూజలు చేసుత్న మంత్రి కొల్లు రవీంద్ర (కింద)

పౌర్ణమి స్నానాలు

- ఆలయాలు కిటకిట
- బీచ్, నదీ తీరంలో రద్దీ
- స్నానమాచరించిన మంత్రి కొల్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్, మచిలీపట్నం రూరల్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా దుర్గగుడి వద్ద కృష్ణా నదిలో యాత్రికులు శుక్రవారం తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో పుణ్యస్నానాలకు తరలివచ్చారు. దీంతో దుర్గాఘాట్, దుర్గగుడి దేవాలయం కిటకిటలాడిపోయాయి. రద్దీని దష్టిలో ఉంచుకొని ముందస్తుగా అధికారులు, పోలీసులు తగు ఏర్పాట్లు చేశారు. అలాగే మచిలీపట్నం మంగినపూడి బీచ్లో పుణ్య స్నానాలు చేసే వారి కోసం అన్ని సౌకర్యాలు కల్పించామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున మంత్రి రవీంద్ర



మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్‌లో సముద్రునికి పూజలు, కర్పూర హారతి నిర్వహించి స్నానమాచరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారులన్నీ విద్యుత్ దీపాలు, బారికేడింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. రెవిన్యూ, పోలీసు సిబ్బంది 500 మందికి పైగా రద్దీ నియంత్రణ చేస్తున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ ద్వారా పులిహోర ప్రసాదాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే దాదాపు 1000 లీటర్లకు పైగా పాలను చిన్నపిల్లలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్న పిల్లలు ఎవరూ కూడా తప్పిపోకుండా ఉండటానికి వారి చేతికి టాగింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం

(మిగతా 2లో)



షెల్టర్ హోమ్‌లను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని షెల్టర్ హెూమ్స్‌లో ఉంటున్న వారితో శుక్రవారం విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రాణి గారి తోట, హనుమాన్ పేట, గవర్నర్ పేట, చిట్టి నగర్ ప్రాంతాలలో సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. షెల్టర్ హెూమ్స్ లో ప్రస్తుతం ఉన్న భోజన, మరుగుదొడ్లు, మెడికల్ క్యాంప్స్,పడక వసతులు ఎలా ఉన్నాయి, అక్కడ ఎవరెవరు వస్తున్నారు వంటి అంశాలపై వారితో స్వయంగా మాట్లాడి, అక్కడ కనిపిస్తున్న వసతులు, వారి వివరాలు తెలుసుకున్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందడం కోసం వచ్చే ప్రజలు,వారి కుటుంబ సభ్యులకు చికిత్స పొందే వరకు కుటుంబ సభ్యులు ఉండుటకు ఆశ్రయం కల్పించే విధంగా పాత గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర నూతన షెల్టర్ హెూమ్ ఏర్పాటు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) వెంకటనారాయణ, ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరింటెంటింగ్ ఇంజనీర్లు పి. సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సామ్రాజ్యం, యు సి డి టెక్నికల్ ఎక్స్పర్ట్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ ఆపరేటర్లుగా మహిళా కానిస్టేబుళ్లు

ప్రజాశక్తి-విజయవాడ : నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు ఐపిఎస్ గారు వినూత్నంగా ఆలోచించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించు కోవడం ద్వారా ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ను నియంత్రించడం, నేరాలును ఛేదించడం, శాంతిభద్రతల పరిరక్షణలో వివిధ వి. ఐ. పి ల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుంది.ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్. వి. రాజశేఖర్ బాబు గారు ప్రత్యేకంగా మహిళా పోలీస్ కానిస్టేబుల్ లకు డ్రోన్ ఆపరేట్ చేసే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ విధానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖలోనే మొట్టమొదటిసారిగా మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ డ్రోన్ కెమెరాలను ఆపరేట్ చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కెమెరాలను ఆపరేట్ చేయడంలో శిక్షణ తీసుకున్న మహిళా పోలీసులు లైవ్ డ్రోన్ ట్రాఫిక్ సర్వేలన్స్, డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, అక్రమ ఇసుక రవాణా పై , గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా/ సేవించడం /విక్రయించడం మొదలగు అంశాలపై డ్రోన్ కెమెరాల ద్వారా సర్వలెన్స్ నిర్వహించి వాటి నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో ఈ రోజు నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు పోలీస్ కమాండ్ కంట్రోల్ నందు డ్రోన్ ఆపరేట్ చేయడంలో శిక్షణ తీసుకున్న మహిళా పోలీసుల పని తీరు పరిశీలించి వారికి పలు సూచనలు సలహాలు అందించడం జరిగింది. అదేవిధంగా శిక్షణ తీసుకున్న మహిళా సిబ్బంది నీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ గారితో పాటు డిసిపి గౌతమి షాలి ఇన్స్పెక్టర్ హనీష్ సిబ్బంది పాల్గొన్నారు.




అవుట్ ఫాల్ డ్రైన్ల నిర్వహణలో స్కాడా విధానం

విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : ఆధునిక సాంకేతికత ను ఉపయోగించి అవుట్ ఫాల్ డ్రైవర్ నిర్వహణ చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కేఎల్ రావు నగర్ ఔట్ ఫాల్ డ్రైన్, వరద ప్రభావిత ప్రాంతాలైన అజిత్ సింగ్ నగర్, కండ్రిక రాజీవ్ నగర్, బుడమేరు పరివాహక ప్రాంతాలు, పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కే ఎల్ రావు నగర్ లోన అవుట్ ఫాల్ డ్రైన్ ను పరిశీలించి, పూడికలు తీసి నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అధికారులను అదిరించారు. సెన్సాస్ తో పనిచేసే స్కాడా (%ూజూాణూ%- సూపర్వైజరి కంట్రోల్ అండ్ డేటా ఎక్విజేషన్) సిస్టంతో నీటి ప్రవాహం తెలుసుకునేటట్టుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సిస్టం ద్వారా వర్షపు నీరు రోడ్డుపైన నిలవకుండా డ్రైనలలో ప్రవహించేటట్టుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కాడా ద్వారా ఎక్కడెక్కడ నీటి ప్రవాహం తగ్గిందో తెలుస్తుందని, తద్వారా ఆ డ్రైన్లలో పూడికలు తీసి నీటి ప్రవాహం లో ఆటకం లేకుండా చూసేటట్టుగా చర్యలు తీసుకోవచ్చని సూచించారు. తదుపరి సర్కిల్-2 పరిధిలో గల వరద ప్రభావిత ప్రాంతీలైనా బుడమేరు వంతన్న, అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ నుండి నున్న సరిహద్దు వరకు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

దోకిపర్రు మహాక్షేత్రంలో కోటి వత్తికా దీపోత్సవం

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : కష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం దోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం కోటి వత్తికా దీపోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కష్ణారెడ్డి, సుధ దంపతుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ధర్మకర్త సుధతోపాటు ఆయ నిర్వాహకులు పి. వీరారెడ్డి, విజయలక్ష్మి , కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు, సుమలత, ప్రసన్న ఇతర కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు , గ్రామ ప్రజలు, భక్తులు ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోటి వత్తికా దీపోత్సవంలో పాల్గొన్న వారికి అవసరమైన పూజా సామాగ్రిని ఆలయ ధర్మకర్తలు కష్ణారెడ్డి, సుధ దంపతులు ఉచితంగా అందచేశారు. కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకుని మహాక్షేత్రంలో శుక్రవారం ఉదయం అభిషేకం, అర్చన కైంకర్యాలు, ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మహాక్షేత్రంలో నిత్య, పక్ష, మాస, అర్ధ సంవత్సర, సంవత్సర ఉత్సవాలు ఆలయ ధర్మకర్తలు నిర్వహిస్తున్నారు. కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అంకరించారు.



గ్రంథాలయ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా రావాలన్నారు. మరో అతిథి గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సీతమ్మవారు 14 ఏళ్ళు వనవాసం చేస్తే మంజూష గారు 14 పుస్తకాలతో 'కవన్న' వాసం చేసిన రచయిత అన్నారు. సుప్రసిద్ధ నవలా రచయిత సాగర్ శ్రీరామకవచం పుస్తకాన్ని సమీక్షిస్తూ - మంజు రాసిన చిన్న చిన్న వ్యాసాలు చలం మ్యూజింగ్స్ ను గుర్తుకు తెస్తున్నాయన్నారు. పుస్తక రచయిత్రి మంజు మాట్లాడుతూ తనకు సహకరించిన వారందరికీ కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ కు నూతన ఛైర్మన్ గా ఎంపికైన గోనుగుంట్ల కోటేశ్వరరావును నిర్వాహకులు, గ్రంధాలయాధికారిణి కె. రమాదేవి, కార్యదర్శి రవికుమార్, గ్రంధాలయ సిబ్బంది ఆత్మయంగా సత్కరించారు. మల్లెతీగ కలిమిశ్రీ అతిథుల్ని వేదిక మీదకు ఆహ్వానించగా కుర్రా సురేష్ బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



పుస్తకావిష్కరణ దృశ్యం





కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కళాక్షేత్రం ఆవరణలో గిరిజన నృత్యాలు ప్రదర్శిస్తున్న కళాకారులు

గిరిజనుల అభ్యున్నతికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బీహార్‌లోని జమూయ్‌లో ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమంలో దేశ ప్రధాని ఇచ్చిన సందేశాన్ని వర్చువల్‌గా తిలకించిన అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ ఒక వీరునిగానే కాకుండా న్యాయం, సమానత్వం కోసం పోరాడిన బిర్సా ముండా వంటివారి జీవితం ఆదర్శప్రాయమన్నారను. వారి ఆశయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. అవమానాలను అణగదొక్కుకొని, ఆత్మాభిమానాన్ని అలంకరించుకొని బిర్సా ముండా స్వేచ్ఛకోసం పోరాడి.. ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద నేడు ప్రధానమంత్రి దాదాపు రూ. 6 వేల కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి సంబంధించి 50 మల్టీ పర్పస్ కేంద్రాలను రూ. 30 కోట్లతో చేపడతామన్నారు. 100మందికి పైబడిన జనాభా ఉన్న గిరిజన గ్రామాలన్నింటినీ రహదారులతో అనుసంధానం చేయడం జరుగుతుందని.. ప్రతి గిరిజన గ్రామానికి పక్కా ఇళ్లు, తాగునీటి కుళాయిలు, అంగన్వాడీ కేంద్రాలు, సౌర విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకునేలా గిరిజనులను ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజనులను అభివద్ధి పథంలో నడిపించేందుకు కషిచేస్తున్నారన్నారు. రహదారులతో అనుసంధానం కోసం రూ. 2,500 కోట్లు ప్రకటించారన్నారు.. 95 గిరిజన మండలాల్లో తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం, రహదారులు వంటి అయిదు ప్రధాన అంశాలపై ప్రత్యేక దష్టిపెడుతున్నట్లు తెలిపారు. జనజాతీయ గౌరవ దివస్, ప్రధానమంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్, ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమాల ఔన్నత్యాన్ని, గిరిజనుల సంక్షేమం, అభివద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవను కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్లా, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు వివరించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన లబ్ధిదారులకు అటవీ భూహక్కు పత్రాలు, ఆధార్ కార్డులు, ఎల్‌పీజీ కనెక్షన్లు తదితరాలు అందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సమిధా సింగ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, సంచాలకులు సదా భార్గవిబీ ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. నిధి మీనా, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, గిరిజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పౌర్ణమి స్నానాలు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి బీచ్ ఒడ్డున శివలింగానికి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్పీతో కలిసి ఫాల్కన్ వాహనంలో డ్రోన్ ద్వారా తీసిన చిత్రాలు మానిటర్లో పరిశీలించారు. తదుపరి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో చిన్న పిల్లల చేతికి ట్యాగులు వేసి పాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ మచిలీపట్నం డిఎస్పి అబ్దుల్ సుభాని మెరైన్ ఎస్ఐ జగదీష్ చంద్రబోస్,పలువురు రెవెన్యూ, పోలీసు సిబ్బంది, తదితర అధికారులు అనధికారులు, గజ ఈతగాళ్లు పాల్గొన్నారు.





జడ్జికి అమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

కొండలమ్మను దర్శించుకున్న జిల్లా జడ్జి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆమెకు దేవస్థానం సిబ్బంది, అర్చకులు స్వాగతం పలికి పూజలు చేయించి శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



దీక్షల్లో కూర్చున రైతులు, రైతు సంఘం నాయకులు

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాళ్వా వరిసాగుకు ప్రభుత్వం అనుమతిం చాలని కోరుతూ రైతు సంఘం, అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లిలో చేస్తున్న నిరాహారదీక్ష శుక్రవారంతో ఏడో రోజుకు చేరింది. ఈ దీక్షలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, లంకదాసుల అజయ్ ఘోష్, సుజ్ఞానం జనార్ధనరావు, వంగలరాజు కైలా రాము,నజి అహ్మద్ ఖాన్ పుప్పాల రంగారావు, తోట లక్మణ, నాగిశెట్టి శేఖర్,గౌరిశెట్టి వెంకన్న, సుంకర వెంకన్న, గౌరి శెట్టి ప్రసాద్ , సుంకర గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కెయులో ముగిసిన ఐఒటి వర్క్‌షాప్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కష్ణా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అనిత టెక్నాలజీస్ సంస్థ ప్రతినిధులైన మణికంఠ అతని టీమ్ సభ్యులతో మూడు రోజులపాటు జరిగిన ఇంటర్నెట్ అఫ్ తింగ్స్(ఐఓటీ) వర్క్ షాప్ శుక్రవారంతో ముగిసింది. మూడవరోజు ముగింపు కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్ విజయ్ కుమారి పాల్గొని ఈ వర్క్ షాప్ విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు భవిష్యత్‌లో ఏ విధంగా ఉపయోగపడుతుంది వంటి తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వర్క్ షాప్‌లో హాజరైన విద్యార్థులందరికీ చివరి రోజు ప్రతిభ ఆధారిత పరీక్ష నిర్వహించి అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డా. ఆర్ విజయ కుమారి చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్లు అందించారు. ముందు ముందు రాబోయే రోజుల్లో ఇలాంటి వర్క్ షాప్స్ మరిన్ని ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి సమన్వయకర్త శేఖర్ బాబు వర్క్ షాప్ సమన్వయకర్త వెంకటకష్ణ, ఎలక్ట్రానిక్స్ విభాగ బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఉచిత ఇసుక పాలసీ పటిష్టవంతంగా అమలుచేసి ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్లో నిర్వహిం చారు. ఇసుక రీచ్ లలో మిషనరీ, భారీ వాహనాలు అనుమతించకుండా చూడాలని, ఇసుక అక్రమ తవ్వ కాలు, రవాణా అరికట్టాలని, ఇందుకోసం ఇసుక రీచ్ ల ప్రవేశ మార్గాల వద్ద చెక్పోస్టులు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షించాలని, ప్రతి రీచ్ కు ఇంచార్జ్ అధికారులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బందాలు ఇసుక రీచ్‌ల తనిఖీలు నిర్వహించి, ఉచిత ఇసుక సరఫరా సజావుగా జరిగేలా చూడాలని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. ఉచిత ఇసుక పాలసీ నిబంధనలు, నది పరిరక్షణ చట్టం, వాల్టా చట్ట నిబంధనలు, హైకోర్టు, జాతీయ హరిత ట్రిబ్యునల్



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ఆదేశాలు పాటించేలా టెక్నికల్ బందాలు పిరియాడికల్ తనిఖీలు నిర్వహించాలన్నారు. బందరు పోర్టు అభివద్ధి పనులకు, ఎయిర్పోర్ట్ అభివద్ధి పనులకు, ఉపాధి హామీ పనులకు ఇసుక సరఫరా కోసం జిల్లాలో రెండు రీచ్ లు కేటాయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్, కమిటీ వైస్ చైర్మన్ గీతాంజలి శర్మ, ఏఎస్పి వివి నాయుడు, గనుల శాఖ ఉపసంచాలకులు కే. శ్రీనివాస్ కుమార్, జిల్లా భూగర్భ జల ఉపసంచాలకులు డి. విజయవర్ధన్ రావు పాల్గొన్నారు.

అడిషనల్ ఎస్‌పిగా వివి నాయుడు బాధ్యతలు స్వీకారం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా వి.వి.నాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నూతన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి. నాయుడు మాట్లాడుతూ పోలీస్ సంక్షేమం, సమర్థవంతమైన పోలీసు సేవలను ప్రజలకు అందజేయడంలో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. 1991లో సబ్ ఇన్స్పెక్టర్ గా పోలీసు శాఖలో ప్రవేశించి వివిధ విభాగాలలో, వివిధ హెూదాలలో పనిచేస్తూ 2024వ సంవత్సరం ఆగస్టు నెలలో అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొంది, సాధారణ బదిలీలలో భాగంగా కష్ణా జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు.



హంసలదీవిలో సముద్ర స్నానాలు

ప్రజాశక్తి-కోడూరు : రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతున్న హంసలదీవి సముద్ర తీరాన కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలు ఆచరించడానికి భక్తులు తరలి వచ్చారు. సముద్రం అలజడిగా ఉండటంతో మరోపక్క బంగాళాఖాతం అల్పపీడనం ఏర్పడడంతో పాటు వర్షం పడడం వంటి కారణాలతో సముద్ర తీరానికి వచ్చే భక్తుల సంఖ్య గత ఏడాది కంటే చాలా తగ్గారు. తెల్లవారు జామున ఐదు గంటల నుండి సముద్ర వద్ద స్నానాలను ఆచరించడానికి అధికారులు అనుమతి ఇచ్చారు. వేకువజామున సూర్య నమస్కారాలు చేసి సముద్ర స్నానాలను ఆచరించి కార్తీక దీపాలను వెలిగిం చారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవనిగడ్డ డిఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందో బస్తును పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. దాదాపు 80 మంది సిబ్బందితో ఎక్కడ కూడా ట్రాఫిక్ సమస్య అనేది తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. మరోపక్క మెరైన్ శాఖ ఆధ్వర్యంలో



స్నానాలు చేస్తున్న యాత్రికులు

భక్తులు సముద్రంలో లోతు కి వెళ్లకుండా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. ప్రత్యేకంగా మైకును ఏర్పాటు చేసి దాని ద్వారా భక్తులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. గజఈతగాళ్లు మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో సముద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అవనిగడ్డ సీఐ యువకుమార్, మెరైన్ సీఐ సురేష్ రెడ్డి తాసిల్దార్ శీను నాయక్ ఎంపీడీవో సుధా ప్రవీణ్ , కోడూరు ఎస్సై చాణిక్యతో పాటు పోలీస్ స్టేషన్ ల ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో సృజనాత్మకతను పెంచాలి : డిఇఒ

ప్రజాశక్తి-గన్నవరం : పిల్లలు దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని డిఇఓ పివిజే రామారావు ఆదేశించారు. శుక్రవారం గన్నవరం మండలం దావాజీగూడెంలోని ఎంపీపీ మోడల్ స్కూల్లో ఆయన పరిశీలించారు. పిల్లలతో కాసేపు ఇంట్రాక్ట్ అయ్యారు. ప్రాథమిక విద్యలో పిల్లల్లో శక్తి సామర్థ్యాలను ప్రశ్నల ద్వారా పరిశీలించారు. విద్యార్థులకు కావలసిన ఆధునిక వసతులన్నీ పాఠశాలలో కల్పించడం పట్ల సంత వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. ఆ తర్వాత ఆత్కూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పర్యటించారు. పదవ తరగతి లో నూరుశాతం ఫలితాల సాధనకు కషి చేయాలని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు సూచించారు. గన్నవరం ఎంఈఓలు కొండా.రవి కుమార్, రామావత్ కమల, ఉంగుటూరు ఎంఈఓ సాంబశివరావు, హెచ్ ఎంలు .జగదీశ్వర రావు,కుమారి, ఝాన్సీ పాల్గొన్నారు.

18న పెడనలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 18న సోమవారం పెడనలోని ఎస్.బి.ఎన్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా వొకేషనల్ ఉపాధి కల్పన అధికారి సత్య బ్రహ్మం, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్ పి. నరేష్ కుమార్, పెడన ఎస్.బి.ఎన్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు తెలిపారు.ఈ జాబ్ మేళాలో, బంధన్ బ్యాంకు ప్రైవేట్ లిమిటెడ్, కె ఎల్ గ్రూప్, సంతోష్ ఆటోమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.14,వేల నుండి రూ.20,వేల వరకు వేతనంతో పాటు ఇతర సౌకర్యాలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 9440444033 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

విశ్రాంతి భవనానికి స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-నాగాయలంక : ప్రయాణికులు విశ్రాంతి భవనంకు భూమి కేటాయించాలని చోడవరం గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ హరినాథ్ బాబు కు శుక్రవారం అర్జీ సమర్పించారు. మండల పరిధిలోని చోడవరం గ్రామ ప్రజలు ప్రయాణికులు విశ్రాంతి భవనం లేక చాలా కాలంగా ఇబ్బందులు పడుచున్నారన్నారు. సమస్యను మాజీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్ దష్టికి తీసుకొని వెళ్లగా తన నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. కానీ భవన నిర్మాణానికి స్థలం లేక ఆలస్యమవుతోందన్నారు.కావున ప్రయాణికుల పరిస్థితిని అర్థం చేసుకుని నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద రోడ్డు పక్కన ఖాళీగా ఉన్న గవర్నమెంట్ భూమిని విశ్రాత భవనం కు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు కైతేపల్లి అర్జున్, అమర్తలూరి గోపి, కైతేపల్లి పసి, దాసరి కీరవాణి, సాతురి తేజ, అయ్యాంకి రమేష్, పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-బంటుమిల్లి : వివాహిత ఉరి వేసుకుని మృతి చెందిన ఘటనపై బంటుమిల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి గ్రామానికి చెందిన మేక నరేశ్‌తో గుడ్లవల్లేరు మండలం, డొకిపర్రు గ్రామానికి చెందిన గీత సంపూర్ణ (22)కు ఐదు సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి మూడు సంవత్సరాల పాప, సంవత్సరం బాలుడు ఉన్నారు. మేక నరేష్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ మద్యానికి బానిసయ్యి భార్య సంపూర్ణను వేధిస్తుండేవాడు. దీంతో ఆమె ఈనెల 13వ తేదీన రాత్రి 12 గంటల సమయంలో పెదతుమ్మిడిలో తన ఇంటిలో ఉరి వేసుకుంది. వైద్యం కోసం విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయింది. గీత సంపూర్ణ ఆమె భర్త, అత్త, మామ, మరిది వేదింపుల వలన ఉరి వేసుకుందని మృతురాలి తల్లి కాగిత గాయత్రి ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు.



మృతురాలు గీత సంపూర్ణ

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు సర్కిల్ పరిధిలో బెల్టుషాపులపై దాడులు చేసి ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్దనుండి 70 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సీహెచ్. శేషగి రిరావు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బెల్టుషాపులు నిర్వహిస్తున్న కంకిపాడు మండలంలో ఇద్దరు, ఉయ్యూరు మండలంలో ముగ్గురు, పెనమలూరు ఒక్కరు, తోట్లవల్లూరులో ఒక్కరిని అ రెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. బెల్టు షాపులు నిర్వహించే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎన్ ఫోర్స్మెంట్, ఈఎస్ స్కాడ్, ఎస్సై కళ్యాణి, సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి గద్దె పుష్పరాణి

సక్రమంగా నిధులు ఖర్చు చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-గుడివాడ : 2025-2026 సంవత్స రాలకు సంబంధించిన నిధులను గ్రామాభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేయాలని గుడివాడ మండలపరిషత్ అధ్యక్షులు గద్దె పుష్పరాణి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివద్ధి ప్రణాళికలపై మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రెండు రోజుల శిక్షణలో భాగంగా శుక్రవారం సర్పంచ్‌లకు, కార్యదర్శులకు, సభ్యులకు, సచివాలయం సిబ్బందికి, వెలుగు వివోలకు శిక్షణ కార్యక్రమం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ పుష్ప రాణి మాట్లాడుతూ పంచాయతీలకు ప్రభుత్వం ద్వారా వచ్చే గ్రాంటుతో గ్రామాల్లో ఏయే పనులు చేయాలి, ఎలా ఖర్చు చేసుకోవాలి అనే అంశాలపై చర్చించి ప్రణాళిక రూపొందించుకోవటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బివై విష్ణు ప్రసాద్, పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు, ఎపిఎం ప్రసాద్ కుమార్, సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది, వెలుగు వివోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి. మండలంలోని 23 గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు జరుగుతున్నాయి. ఇప్పటివరకు సుమారు 6645 సభ్యత్వాలు నమోదయినట్లు మండల టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం పెంజెంద్ర గ్రామంలో టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం వేగంగా జరిగింది. గ్రామ టిడిపి నాయకులు బొప్పన శివప్రసాద్, జానీ తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ విజేతకు అభినందనలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ స్కూల్‌లో ఇటీవలే అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జగ్గయ్యపేట పట్టణం 22వ వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు కుమారుడు సురేష్ పవర్ లిఫ్టింగ్ జూనియర్స్ బాడీ వెయిట్ 93 కేజీల విభాగంలో మొదటి బహుమతి గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకున్నాడు. డిసెంబర్‌లో 8, 9, 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న సౌత్ ఇండియా పోటీలకు సెలెక్ట్ అయ్యాడు. జగ్గయ్యపేట పట్టణంలో విశ్వభారతి డిగ్రీ కళాశాలలో బీకాం ఫస్ట్ ఇయర్ చదువుతున్న సురేష్ కృష్ణ యూనివర్సిటీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్యను ఆయన నివాసంలో తాతయ్య, చిన్నబాబు లను మర్యాద పూర్వకంగా కలిశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎన్ రమేష్, అబ్బులు, జె తిరుపతిరావు, వివిఎల్ఎన్ నారాయణ రావు విద్యార్థులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌గా యువత : ఎస్ఐ అబ్దుల్

విజయవాడ : ఈ రోజుల్లో యువత సోషల్ మీడియాను ప్లాట్‌ఫామ్‌గా చేసుకుని విపరీతంగా వినియోగిస్తున్నారని గుణదల ఎస్ అబ్దుల్ రహీమ్ అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా విజయవాడ గుణదలలోని దీపనివాస్ బాలుర వసతి గృహంలో నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుణదల ఎస్ఐ అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ సోషల్ మీడియా పిల్లల జీవనశైలిపై తీవ్రంగా ప్రభావం చూపిస్తుందని, నేటి కాలంలో ప్రతి ఇంట్లో దాదాపు 18 ఏళ్ళలోపు పిల్లలకు స్మార్ట్ ఫోన్ సర్వసాధారణంగా మారిపోయాయని అన్నారు. సోషల్ మీడియాలో యువత యాక్టివ్‌గా ఉండటం తప్పు కాదు కానీ కొంత మంది పిల్లలు మాత్రం సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ విపరీతంగా వినియోగిస్తున్నారన్నారు. దీంతో వారి తల్లిదండ్రులు పిల్లలను కంట్రోల్ చేయలేక ఆందోళన చెందుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో పిల్లల బాల్యం, చదువుపై ఇది ప్రతికూల ప్రభావం చూపడమే కాకుండా వారి మానసిక పరిస్థితిని కూడా దెబ్బతీస్తోందని, సోషల్ మీడియా అడిక్షన్ వల్ల పిల్లలు హింసాత్మకంగా మారడమే కాకుండా వారి ఓపిక, సహనం కొరవడుతున్నాయని అన్నారు. చదువుపై శ్రద్ధపెట్టాలని సూచించారు. అనంతరం 'బాలలపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై చిత్రలేఖనం (డ్రాయింగ్) పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను వారు అభినందించారు. ప్రథమ బహుమతి జి.ప్రకాష్, రెండో బహుమతి జి.పవన్ కుమార్, మూడో బహుమతి ఎం.రాబిన్, మిగతా విజేతలకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎన్.అంతయ్య, హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు, జోనల్ కోఆర్డినేటర్ ఎస్‌కె.నజ్మా, దీపనివాస్ బాలుర వసతి గృహం సిబ్బంది ఎం.రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తహశీల్దార్ సుశీలదేవి తెలిపారు. ధాన్యంలో 17 శాతం లోపు తేమ ఉండాలని ఆమె తెలిపారు. 17 శాతం కంటే ఎక్కువ తేమ ఉన్న ధాన్యాన్ని రైతు, మిల్లర్లు అనుమతితో 1 శాతానికి 1 కిలో చొప్పున 100 కిలోలకు గరిష్ఠంగా 5 కిలోలు చొప్పున మినహాయింపుపై కొనుగోలు చేస్తారని లేకుంటే ధాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టి తీసుకొనివచ్చి పూర్తి మద్దతు ధర పొందాలని ఆమె కోరారు. రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ఉచితంగా సంచులు ఇవ్వడమే కాకుండా రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. మద్దతు ధర క్వింటాలు 100 కిలోలకు సాధారణ రకం రూ.2,300, గ్రేడ్ – ఎ రకం రూ.2320లు నిర్ణయించిందని కనుక రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా గానీ, బయట మార్కెట్లో గానీ మద్దతు ధరకు తగ్గకుండా విక్రయాలు చేసుకోవచ్చని తెలిపారు. రెడ్డిగూడెం తహశీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఏమైనా ఫిర్యాదులు ఉంటే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంథం పుల్లయ్యను (ఫోన్ నెంబర్ :- 9182679512) సంప్రదించాలని కోరారు.

మంచినీటి పంపుహౌస్ పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణానికి మంచినీటిని సరఫరా చేసే హెడ్ వాటర్ వర్క్స్ పంప్ హౌస్‌ను శుక్రవారం నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు, వైసిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదల కారణంగా పంప్‌హౌస్‌లో బురద పేరుకుపోయిందన్నారు. మోటార్లు కాలిపోవడం, క్లోరినేషన్ గ్యాస్ ట్యాంక్ కూడా డామేజ్ అవ్వటం, గురువారం జనరేటర్ షార్ట్ సర్క్యూట్ అయి కాలిపోయాయని అన్నారు. వీలైనంత త్వరగా శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వెంటనే స్పందించాలని మంచినీరందించాలని కోరారు.

అధికారులకు 108 సిబ్బంది వినతి



విస్సన్నపేటలో వినతిపత్రం అందిస్తున్న 108 సిబ్బంది



తిరువూరులో

ప్రజాశక్తి - విస్సన్నపేట : తమ సమస్యలు తీర్చాలని కోరుతూ ఎంపిడిఒ చినరాట్నాలుకు, తహశీల్దార్ లక్ష్మీ కల్యాణంకు 108 సిబ్బంది వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించకపోతే 25వ తేదీ తరువాత నుండి సమ్మె చేయనున్నట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చినవారిలో పైలట్ చెన్నారావు, విక్టోరియా సమర్పణరావు ఉన్నారు. **తిరువూరు :** 108 కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్(సిఐటియు) నాయకులు తిరువూరు ఆర్ డిఒ కె.మాధురికి వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25వ తేదీ నుండి రాష్ట్ర రాష్ట్ర వ్యాప్తంగా 108 ఉద్యోగులు సమ్మె చేయనున్నట్లు యూనియన్ నాయకులు కె.రాఘవులు, సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు ఆర్‌డిఒకు వివరించారు.



బహుమతులందజేస్తున్న బ్యాంక్ మేనేజర్ కృష్ణారావు

విజిలెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కానూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో నేషనల్ విజిలెన్స్ అవగాహనా కార్యక్రమం శుక్రవారం జ్ఞానోదయం స్కూల్ నందు జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనంపై పోటీలు నిర్వహించారు. విజేతలకు బ్యాంక్ మేనేజర్ కృష్ణారావు బహుమతులు అందజేశారు. ఖాతాదారులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

17న ఉచిత వైద్య శిబిరం



ప్రజావైద్యశాల డాక్టర్ శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : హార్ట్‌కు జనరల్ సమస్యలకు సంబంధించిన ఉచిత మెడికల్ క్యాంపు ఈ నెల 17న నిర్వహిస్తున్నామని ప్రజా వైద్యశాల డాక్టర్ వి.శ్రావణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం రామరాజ్యానగర్ ఫ్లైఓవర్ వద్ద ఉన్న ప్రజా వైద్యశాల ఆస్పత్రిలో ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ ఆదివారం రామరాజ్యానగర్ ప్రజా వైద్యశాల వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించబడుతుందని చెప్పారు. ఇటీవల ఎక్కువగా హార్ట్ ఎటాక్‌లు వచ్చి ప్రాణాలు కోల్పోతున్నారని, దానిని దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజా వైద్యశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఇద్దరు కార్డియాలజిస్ట్ బందంతో పరీక్షలు నిర్వహించి కన్సల్టేషన్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఏదైతే జనరల్ సమస్యలకు సంబంధించి గ్యాస్ట్రిక్, కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు, జ్వరం, బీపీ, షుగర్ , ఆయాసం, దగ్గు జలుబు, కీళ్ల నొప్పులు వీటికి సంబంధించి జనరల్ సమస్యలు అయినటువంటి ప్రతి ఒక్కదానికి ఉచిత కన్సల్టేషన్ జనరల్ ఫిజిషన్ డాక్టర్ హరిహరన్ పరీక్షిస్తారన్నారు. ఇందులో ప్రజా వైద్యశాల టీం పాల్గొంటారన్నారు. ఈ సదవకాశాన్ని పశ్చిమ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ కోరారు.

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక



ప్రజాశక్తి - నందిగామ : కత్తి పట్టిన ఏకత్వా పాఠశాల విద్యార్థులు ముగ్గురు రాష్ట్ర స్థాయి అండర్ 19 పాఠశాల క్రీడా సమాఖ్య ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడపా నాగ సూర్యావతి శుక్రవారం తెలిపారు. పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న దేవిశ్రీ దీపక్ శాబర్ విభాగంలో, మండల కార్తీక్ ఫోయిల్ విభాగంలో, మండల యస్వంత్ ఇప్పి విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉదయం రాష్ట్రస్థాయి ఎంపికైన ముగ్గురు క్రీడాకారులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో పాఠశాల అధినేతలు అమరనేని రమేష్ బాబు, జ్యోతి ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్ఛమిచ్చి ఎంతగానో అభినందించారు. ఎంపికైన విద్యార్థులు కర్నూలు జిల్లాలోని నవంబర్ 26, 27, 28 తేదీలలో జరగబోయే అండర్ 19 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య ఫెన్సింగ్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

మానసిక వ్యాధిగ్రస్తులకు అండగా మనోబంధు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మానసిక వ్యాధిగ్రస్తులకు అండగా ఉంటామని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మనోబంధు ఫౌండేషన్ సహకారంతో మతిస్థిమితం కోల్పోయి వీధులలో సంచరిస్తున్న వారిని గుర్తించి వారిని మానసిక వైద్యశాలలో చేర్పించి వైద్యం అనంతరం తిరిగి వారిని వారి కుటుంబాలకు చేరువ చేస్తామని ఆయన తెలిపారు. మనో బందు ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య, పోలీస్, వివిధ శాఖలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. జగ్గయ్యపేట పరిసర ప్రాంతాలలో మానసిక వ్యాధితో బాధపడుతూ మతిస్థిమితం కోల్పోయిన వారి సమాచారాన్ని తమ ట్రస్ట్ కి తెలియచేయాలని ఆయన కోరారు.

షారోను ప్రార్థనా మందిరం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని ముక్త్యాల గ్రామంలో నూతనముగా నిర్మించిన షారోను క్రీస్తు ప్రార్థన మందిరాన్ని శుక్రవారం జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం దేవుని సేవ చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. దేవుడు చెప్పిన విధంగా అందరూ సన్మార్గంలో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, యేసుపాదం, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

18న ధర్నాను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న కమల

ప్రజాశక్తి - తిరువూరు : సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18న విజయ వాడలో జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.క మల ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తిరువూరు మండలం ఆశ కార్యకర్తల సమావేశం వజ్రమ్మ అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, గతంలో అధికారుల సమక్షంలో జరిగిన చర్చల్లో భాగంగా ఇచ్చిన రాతపూర్వక హామీలకు జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల వచ్చాయనే పేరుతో ఒట్టి చేతులతో ఇంటికి పంపడం దుర్మార్గం అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.60 వేలు, సహజ మరణానికి రూ.రెండు లక్షలు, ప్రమాదవశాత్తు చనిపోతే రూ.ఆరు లక్షల చొప్పున ఆశా కార్యకర్తలకు బీమా సౌకర్యం ప్రకటించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని,. డిమాండ్ చేశారు. వీటి అమలు కోసం ధర్నా చేయనున్నట్లు కమల వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : 2025 – 26 సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీ /మండల పరిషత్ పరిషత్ అభివృద్ధి ప్రణాళిక తయారు చేసే నిమిత్తం ఎంపిపి, ఎంపిటిసిలు, జడ్‌పిటిసి, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ 1–6, పంచాయతీ విఒలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు రామినేని దేవి ప్రవీణ్య వీరస్వామి నాయుడు అధ్యక్షత వహించారు. తహశీల్దార్ సుశీలదేవి, ఎంపిడిఒ రమణ, వైస్ ఎంపిపి–1 చాట్ల రాబర్ట్, వైస్ ఎంపిపి – 2 పాటిబండ్ల శ్రీనివాసరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేదీన చీరాలలో జేఎన్టీయూకే మెన్ అండ్ ఉమెన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీల్లో తమ కళాశాల చెందిన విద్యార్థి సాయి సంజయ్ వర్ధన్ 86 కిలోలు బరువు నెత్తి బంగారు పతకం, పివి సాయి రామ్, 77 కిలోల బరువు నెత్తి. సిల్వర్ పథకాన్ని, 66 కిలోల కేటగిరీలో పి. విక్టర్ 116 కిలోల బరువు నెత్తి బంగారు పతకాన్ని, 67 కిలోల కేటగిరీలో కేకే సిద్దార్థ 127 కిలోలు ఎత్తిబంగారు పతకాన్ని, 77 కిలోల కేటగిరిలో టి గోపీచంద్ 118 కిలోలు బరువులెత్తి బంగారు పతకాన్ని, 109 కిలోల కేటగిరిలో డి రామ్ కుమార్ 130 కిలోలు బరువు నెత్తి బంగారు పతకాన్ని, బాలుర విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను సాధించారన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ఎన్.వి రాజకుమార్, జిమ్ కోచ్ నటరాజు, పథకాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.



గొల్లపూడి పంచాయతీలో బారులు తీరిన మహిళలు

ప్రజాశక్తి - గొల్లపూడి : గొల్లపూడి గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం మహిళలు బారులు తీరారు. తపాల శాఖ వారితో మూడు రోజులు పాటు గ్రామపంచాయతీ వద్ద బ్యాంక్ అకౌంట్ లేనివారికి రూ.200 లతో అకౌంటు ఓపెన్ చేసి ఎన్‌పిసిఐ లింక్ కూడా చేస్తున్నారు. అది తెలియని కొంతమంది వదంతులకు ప్రేరేపిస్తున్నారు. మహిళలు తమ బ్యాంక్ అకౌంట్‌ను ఎంపిసిఐ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) లింక్ చేసుకోవాల్సిందిగా అధికారులు సూచిస్తు న్నారు. దీనివల్ల ప్రభుత్వం నుండి నుంచి ఉచిత పథకాలు వెనక్కి వెళ్లకుండా ఉంటా యని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు భయపడాల్సిన అవసరం లేదని బ్యాంక్ ఖాతాకు ఎన్‌పిసిఐ లింక్ అయిందో లేదో బ్యాంకు కెళ్ళి చూసుకోవాలని పంచాయతీ వారు చెబుతున్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : తక్షణమే నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని ఏఐటియుసి అనుబంధ ఏపి బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కొమ్ముల సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని సిపిఐ సెంటర్‌లో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సురేష్ మాట్లాడుతూ రోజువారి కూలి పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటే విధంగా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇ.కుమార్, కె.వి. రామస్వామి, సిహెచ్. ఉదయ్ కుమార్, జి.శేఖర్, బి.చంటి, కె.గోపి, సిహెచ్.నాగేంద్ర, టి.సుబ్బారావు పాల్గొన్నారు.

పౌర్ణమి సందర్భంగా దుర్గమ్మ గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పౌర్ణమి సందర్భంగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో దుర్గా మల్లేశ్వరుల ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం శుక్రవారం కన్నులపండువగా జరిగింది. తొలుత ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద గల శ్రీ కామధేను అమ్మవారి దేవస్థానం నుండి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఆలయ వైదిక సిబ్బంది వారి ఆధ్వర్యంలో ఆలయ ఈవో కె.ఎస్. రామారావు పూజలు నిర్వహించి, కార్యక్రమంను ప్రారంభించారు.

నందిగామలో డివిజనల్ పిఆర్‌ఒ కార్యాలయం ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ రెవిన్యూ డివిజన్ కేంద్రంగా సమాచార శాఖ డివిజనల్ పిఆర్వో కేంద్రం ఏర్పాటు చేయాలని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్ తదితరులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యత : కలెక్టర్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : గిరిజన సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతనిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్లో గిరిజన అమరవీరులను స్మరించుకుంటూ జన జాతీయ గౌరవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, గిరిజన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనులు ఆర్థికంగా వెనుకబడినప్పటికీ సాంఘికంగా, మహిళా సాధికారతలో ఎంతో ముందు ఉంటారని అన్నారు. విద్య లేక, సరైన అవగాహన లేక కనీసం ఆధార్ కూడా పొందలేకపోతున్నారని, ఈ అంశంపై దష్టి సారించి జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గిరిజనులకు ఆధార్ నమోదుకు కషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలకు ఆధార్ కీలకం కాబట్టి ఒకచోట స్థిరపడి ఉండి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా సమగ్ర అభివద్ధిలో గిరిజనులను భాగస్వామ్యం చేయుటకు కషి చేస్తామన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఫణి ధూర్జటి కార్యక్రమ నిర్వహణ పర్యవేక్షించారు. గిరిజన సంఘం నాయకులు కుంభ అయ్యప్ప స్థానిక సుకర్లబాదలో నిర్మిస్తున్న గిరిజన కమ్యూనిటీ హాల్ నిర్మాణం మధ్యలో నిలిచిపోయిందని కలెక్టర్ దష్టికి తీసుకురాగా, కారణాలు తెలుసుకొని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయ్యేలా కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు వెంకటేశ్వరరావు తదితరులు, గిరిజన సోదరులు పాల్గొన్నారు.

18న మహాధర్నా జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి- నందిగామ : విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈనెల 18న విజయవాడలో జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు బడ్జెట్‌లో కేటాయించాలని డిమాండ్ చేస్తూ, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18న విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే 'మహాధర్నా' జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం నందిగామ కెవిఆర్ కళాశాలలో పోస్టర్ ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్ మాట్లాడుతూ విద్యాదీవెన, వసతి దీవెనబకాయిలు రూ.3,480కోట్ల విడుదలకు ప్రభుత్వం తాత్సర్యం చేస్తుందని అన్నారు. ఇప్పటికే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలుమార్లు విన్నవించిన ప్రభుత్వం జాప్యం చేస్తూ కల్లబొల్లి మాటాలు చెప్తుందని వాపోయారు. ఈ సమస్యల పరిష్కారానికి మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ, అభిషేక్, ప్రయోధర్, ప్రేమ్ కుమార్, వెంకటేష్, మహాలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మార్పులకనుగుణంగా బోధనా పద్ధతులుమారాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రోజు రోజుకీ కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, మార్పులకు అనుగుణంగా తమ బోధనలో మార్పులు తీసుకువచ్చినప్పుడే అధ్యాపకులు తమ వత్తికి న్యాయం చేసినవారవుతారని సుజనా ఫౌండేషన్ సలహాదారు, బిటి అండ్ బిటి ఛైర్మన్ వి.శ్రీనివాసరావు అన్నారు. కొత్తపేట కెబిఎన్ కాలేజీలో శుక్రవారం కాలేజీ ఐ.క్యు.ఎ.సి విభాగం ఆధ్వర్యంలో 'డ్రీమ్ బిగ్ – యాక్ట్ ఫాస్ట్' అంశంపై అధ్యాపకులకు అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదవ పారిశ్రామిక విప్లవం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో అధ్యాపకుల స్థానాన్ని రోబో టీచర్లు ఆక్రమిస్తున్నాయన్నారు. కృత్రిమమేథ ప్రాధాన్యత పెరుగుతోందని, దీన్ని దష్టిలో పెట్టుకుని అధ్యాపకులు కూడా తమ నైపుణ్యాలను, విజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. రాబోయే రెండు దశాబ్దాలకు సిద్ధంగా ఉండేలా విద్యార్థులను తయారుచేయాలన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ అధ్యాపకులు పరిశీలన, ప్రయోగ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, ఐ.క్యు.ఎ.సి కోఆర్డినేటర్ షమీమ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విజ్ఞాన దర్శిని వారి సహకారంతో కొండపల్లి క్రాంతి హైస్కూల్ లో 6 7,8, 9,10 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పిస్తూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా విద్యార్థులలో సైన్స్ టెంపర్ ను పెంపొందించే విధంగా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.. విద్యార్థులతో అనేక ప్రయోగాలు చేయించి సైన్స్ పట్ల అవగాహన కలిగించారు. సులభంగా అర్థమయ్యే విధంగా సుమారుగా 50 రకాల ప్రయోగాలు పిల్లల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శనీ అధ్యక్షులు రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు శోభారాణి మరియు ఆదాం రాజు పాల్గొన్నారు. విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షులు రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వైజ్ఞానిక సాక్షరత ఉన్నత జీవన మార్గం సైన్స్ అనేది పాఠశాలలో ఒక సబ్జెక్ట్ మాత్రమే కాదు, మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి ఇది ఒక మార్గం." అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వెనిగళ్ళ మురళీమోహన్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

యువతకు మంచి సందేశం 'డ్రింకర్ సాయి'

యువ నటుడు ధర్మ మహేష్



మాట్లాడుతున్న సినీ హీరో ధర్మ మహేష్

ప్రజాశక్తి - హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : త్వరలో విడుదల కానున్న 'డ్రింకర్ సాయి' సినిమాలో యువతకు మంచి మెసేజ్ ఉంటుందని ఆ చిత్ర యువ కథానాయకుడు, జంక్షన్ కెఎన్. టాకీస్ అధినేత కాకాని వెంకటేశ్వరరావు(బాబు),అరుణ దంపతులు కుమారుడు కాకాని ధర్మమహేష్ అన్నారు. శుక్రవారం ఆయన నటించిన రెండవ సినిమా 'డ్రింకర్ సాయి' టీజర్‌ను కెఎస్ టాకీస్‌లో విడుదల చేశారు. ముందుగా ధర్మమహేష్ తన తల్లిదండ్రులు, యూనిట్ సభ్యులు, నటీనటులు, సాంకేతిక నిపుణులతో కలిసి స్థానిక వేంకటేశ్వర స్వామి దేవస్థానం, అభయాంజనేయస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. అనంతరం అభిమానులు థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం మహేష్ మాట్లాడుతూ.. యూత్ కు నచ్చే సినిమాలు ఎంచుకొని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హీరోయిన్ ఐశ్వర్య శర్మ, నిర్మాతలు బసవరాజు శ్రీనివాస్, బసవరాజు లహరేదర్, షేక్ ఇస్మాయిల్, దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి, బిగ్ బాస్ సెలబ్రిటీ సీత, అంబర్పేట శంకర్, ఇతర సాంకేతిక నిపుణులు, పాల్గొన్నారు. టీజర్ వేడుకకు టీడీపీ తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికల్యాణి, స్థానిక ప్రముఖులు దుట్టా శివన్నారాయణ.దుట్టా రవిబాబు,నక్కాగాంధీ తదితరులు హాజరయ్యారు.

పలుచోట్ల గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం గ్రంథాలయంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి గన్నవరం ఎంపీపీ అనగాని రవి ముఖ్య అతిథి గా విచ్చేసి, రిబ్బన్ కటింగ్ చేసి పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల అభివద్ధికి ప్రతి ఇంటి నుండి పన్ను చెల్లిస్తున్నారనీ, అయితే గ్రంథాలయాల సేవలను అందరూ ఉపయోగించుకోవాలన్నారు. పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందన్నారు. భివద్ది కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు , చిమట రామారావు , పాఠకులు విద్యార్దులు, గ్రంథాలయ సిబ్బంది, చిన్నావుటపల్లి, నిర్వాహకులు పాల్గొన్నారు.

కంకిపాడు : కంకిపాడు శాఖా గ్రంథాలయంలో జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు వి.ఎస్.ఎన్. మల్లేశ్వరరావు పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించారు. **చల్లపల్లి (మొవ్వ) :** మొవ్వ శాఖ గ్రంథాలయంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సద్దినేని సాంబశివరావు పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం 5వ తరగతి నుండి ఏడో తరగతి విద్యార్థులకు గ్రంథాలయం ఉపయోగాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయశాఖ అధికారి టి.కృష్ణకుమారి పర్యవేక్షించారు. **మోపిదేవి :** మోపిదేవిలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయ అభివద్ధి కమిటీ అధ్యక్షులు బొందలపాటి సుబ్బారావు ఈ ప్రదర్శన ప్రారంభించగా గ్రామ పెద్దలు చిన్నారులు ఆసక్తిగా పాల్గొని నచ్చిన పుస్తకాలు చదివారు. గ్రంథాలయ పరిపాలన అధికారి కైతేపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం పుస్తక ప్రదర్శనను డిగ్రీ కాలేజీ విశ్రాంతి ప్రిన్సిపాల్ ఎలమంచిలి పూర్ణచంద్రావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు వ్యాచారచన పోటీ లు నిర్వహించారు. గ్రంథాలయాధికారి టి.వాణి, వైపిసి ప్రసాద్, జి, టి .దేవి పాల్గొన్నారు.

పిసిసి కోఆర్డినేటర్‌గా మోహనరావు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండంలోని పెనమకూరు గ్రామానికి చెందిన మొవ్వా మోహనరావు పామర్రు నియోజకవర్గ పిసిసి కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నుంచి నియామక పత్రాన్ని అందుకున్నట్లు మోహనరావు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అభివద్ధికి తనవంతు కషి అందిస్తానని తెలిపారు.

చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి- ఉయ్యూరు : విజ్ఞాన బండాగారాలైన గ్రంథాలయాను ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని డీవైఈఓ ఐ.పద్మారాణి అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను పద్మారాణి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా 20 మంది విద్యార్థులకు ఆర్. వీరకుమారి ధరావతు చెల్లించి గ్రథాలయంలో సభ్యులుగా చేర్పించారు. పుస్తక పఠనం వల్ల ప్రయోజనాలను గ్రంథాలయ అధికారి బి.రమణి వివరించారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, బావి పంపులు సెంటర్ ప్రాంతంలో రామ్ చరణ్ (5) శుక్రవారం తప్పిపోయాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కంగారు పడి టూటౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న సీఐ కొండలరావు తన సిబ్బందిని అప్రమత్తం చేసి క్షణాల్లో స్పందించి ఆ ప్రాంతమంతా గాలించి బాలుడు రామ్ చరణ్‌ని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు.

ఆస్పత్రి పారిశుధ్య కార్మికుల వినతి



అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న శానిటైజ్డ్ వర్కర్ల సమస్యలపై నందిగామ గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిం టెండెంట్ సత్యనారాయణకు శుక్రవారం సిఐటియు నాయకులు, కార్మికులు వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు పిఎఫ్ నెంబర్లు, ఈఎస్ఐ కార్డు ఇప్పించాలని, ప్రతి నెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో కాంట్రాక్టు పద్ధతిన అనేక సంవత్సరాలుగా విధులు బాధ్యతగా నిర్వహిస్తున్న సిబ్బందికి కాంట్రాక్టర్ కృష్ణ ప్రసాద్ ప్రతినెల సక్రమంగా వేతనాలు చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా శానిటేషన్‌కు ఉపయోగించే వస్తువులు ఇచ్చేలా చూడాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.



మైలవరంలో పుసక్త ప్రదర్శనలో పాల్గొన్న గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి - మైలవరం : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మైలవరం శాఖ గ్రంథాలయంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఎలబాలు మాట్లాడుతూ పుస్తక పటనంద్వారా విష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పుస్తకపటను మేధాశక్తిని పెంపొంది స్తుందన్నారు. **జగ్గయ్యపేట:** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శను జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్ ప్రారంభించారు. ఈ పుస్తక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ రామ్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు రోజు కొంత సమయం గ్రంథాలయానికి వచ్చేలా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయ్ యూనియన్ నాయకులు విల్సన్ బాబు, శ్యామల, రాము, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ శాఖ గ్రంథాలయం శుక్రవారం పుస్తక ప్రదర్శన నందిగామ మండల విద్యాశాఖ అధికారి ఎం.పద్మా ప్రారంభించారు. ఎంతో పద్మ మాట్లాడుతూ పుస్తక పఠనం మనిషి ఉన్నత శిఖరాలకు అవరోదించేలా తోడ్పడుతుందని తెలిపారు. నందిగామ గ్రంథాలయ అధికారి మస్తాన్ వలీ, బాలబాలికలు పాల్గొన్నారు.



గిరిజనుల వేషధారణలో విద్యార్థులు

భారత గిరిజన దినోత్సవం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో శుక్రవారం భారత గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో గిరిజనుల పాత్ర ప్రశంసనీయమని అన్నారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు ఆచార్య వ్యవహారాలు నేటి తరాలకు ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు లంబాడి, గోండు వస్త్రధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ అంశాల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులను, తహశీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడతా లక్ష్మీనారాయణ, కార్యదర్శి రాధా కుమారి, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం, మద్దులపర్వ గ్రామం నుంచి విస్సన్న పేట మండలానికి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వ కాలు కొనసాగు తున్నాయి. శుక్ర వారం సాయంత్రం నుంచి



రాత్రి పొద్దు పోయే వరకు ఈ తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు తెలుసుకొని పొక్లయిన్ స్వాధీనం చేసుకున్నారు.

మాకు స్ఫూర్తి బాలోత్సవం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో శుక్రవారం ప్రారంభమైన అమరావతి బాలోత్సవం ఏడవ పిల్లల పండుగలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను ప్రజాశక్తి పలకరించింది. ఉత్సవాల్లో అనుభూతి వారి మాటల్లోనే....

మన స్థాయి తెలుస్తుంది : త్రివేణి



'ఇటువంటి పెద్ద ఈవెంట్ లో పాల్గొని ప్రదర్శన ఇవ్వడం వలన మన పెర్ఫార్మెన్స్ ఎలా ఉందో తెలుస్తుంది. నాకు చక్కని వేదికగా ఉపయోగపడింది. ఫోక్ డ్యాన్స్ లో పాల్గొన్నాను. బాగా చేసా. విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుంది'

నాకు డ్యాన్సంటే ఇష్టం : లిఖిత



'నాకు డ్యాన్స్ అన్నా,పాటలు అన్నా ఎంతో ఇష్టం.ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ఇంకా ఆనందంగా ఉంది. చాలా చక్కగా చేసా. అలాగే ఇక్కడ ఎంతో మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. వారితో నేను పాల్గొనడం బాగుంది'

నాకు బాగా నచ్చిన కార్యక్రమం : షేక్ హాసియా



'బాలోత్సవం వంటి కార్యక్రమాలు ఎక్కడా నిర్వహించడం లేదు. గతంలో వివిధ పోటీలు జరిగేవి ఇపుడు లేవు. విద్యార్థులకు ఈ కార్యక్రమం ఒక్కటే ప్రతిభను ప్రదర్శించే అవకాశం ఉంటుంది. చక్కగా వినియోగించుకుంటునం. నేను వ్యాస రచన ఈవెంట్‌లో పాల్గొన్నాను. తప్పకుండా బహుమతి వస్తుంది'

మళ్ళీ మళ్ళీ రావాలని ఉంది : యమున



'నేను బాలోత్సవం లో జానపద నత్యంలో పల్గొంటున్నాను. నాకు జాన పద నృత్యం అంటే ఎంతో ఇష్టం. ఇక్కడ ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉంది. అలాగే ఎంతో మంది నా తోటి విద్యార్థులు పరిచయం అయ్యారు. ఇటువంటి కార్యక్రమానికి మళ్ళీ మళ్ళీ రావాలని ఉంది. తప్పకుండా వస్తా. నేను రవీంద్ర భారతి స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్నాను'

చక్కని వేదిక : హారిక



'నేను మొదటిసారిగా ఇటువంటి కార్య క్రమంలో పాల్గొంటున్నాను. బాలోత్సవం గురించి విన్నాను. ఎలాగైనా పాల్గొనాలని అనుకున్నాను. నేను ప్రదర్శన ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది చక్కని వేదిక'

ఏర్పాట్లు బాగున్నాయి : జి.అక్షయ



'నేను పటమట జిడిఇటి మున్సిపల్ స్కూల్‌లో చదువుతున్నాను. గత ఏడాది పాల్గొన్నాను. మళ్ళీ క్లాసికల్ డ్యాన్స్ ఫెర్ఫామ్ చేయడానికి బాలోత్సవం ఎప్పుడా అని ఎదురుచూస్తున్నాను. ఈ సారి చక్కటి ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు కూడా పెరిగారు'

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి: కలెక్టర్

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పడానికి పెట్టుకున్న దరఖాస్తులకు త్వరగా అనుమతులు మంజూరుచేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని తన చాంబర్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సింగల్ డెస్క్ పాలసీ కింద 80 దరఖాస్తులు రాగా అందులో 52 దరఖాస్తులకు అన్ని అనుమతులు వచ్చాయని వాటిని ఆమోదిస్తున్నా మన్నారు. మిగిలిన 28 దరఖాస్తులకు సంబంధించి 6 ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని దరఖాస్తులు పరిశీలించి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. పెట్టుబడి రాయితీ, వడ్డీ రాయితీ, విద్యుత్ ఛార్జీ లు రాయితీ తిరిగి చెల్లింపు కింద 15 ఎం ఎస్ ఎం ఈల నుండి దరఖాస్తులు అందగా వాటన్నిటిని ఆమోదిస్తున్నామని, ఆ ప్రకారం వాటికి 54,24,852 రూపాయలు మంజూరుకు ఆమోదం తెలుపుతున్నామన్నారు.జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం కింద 37,573 దరఖాస్తులు అందగా 2,308 దరఖాస్తులను బ్యాంకులకు రుణాలు మంజూరుకు సిఫారసు చేసి పంపడం జరిగిందని మిగిలినవి వివిధ దశల్లో పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిని కూడా సత్వరమే పరిశీలించి బ్యాంకులకు పంపేందుకు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ బాబ్జి, ఎల్ డి ఎం జయవర్ధన్, జాయింట్ రిజిస్ట్రార్ జగన్మోహన్, డిప్యూటీ చీఫ్ ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, సి పి డి సి ఎల్ ఎస్ ఈ సత్యానందం, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ శ్రీనివాస్, ఎం వి ఐ శ్రీనివాస్, ఫ్యాప్సియా సభ్యులు జితేంద్ర, తదితర అధికారులు పాల్గొన్నారు.

నగరంలో దేవకీ నందన వాసుదేవ బృందం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలో దేవకీ నందన వాసుదేవ చిత్ర యూనిట్ సందడి చేసింది. ఈనెల 22న విడుదల కానున్న దేవకీ నందన వాసుదేవ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు విజయవంతం చేయాలని హీరో అశోక్ గల్లా కోరారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ చిత్రం కచ్చితంగా ఆకట్టుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా నూతనంగా నటించిన దేవకీ నందన వాసుదేవ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా చిత్ర యూనిట్ ఫ్రైడ్ మాధవ్ హోటల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హీరో అశోక్ గల్లా మాట్లాడుతూ సెన్సేషనల్ హిట్ సాధించిన హనుమాన్ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మ అందించిన కథతో దర్శకుడు అర్జున్ జంధ్యాల నిర్మించిన దేవకీ నందన వాసుదేవ చిత్రం అఖిలాంధ్ర ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుం టుందన్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు విశేషమైన ఆదరణ లభిస్తోందన్నారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరియో అందించిన సంగీతం వినసొంపుగా ఉంటుందని బ్యాగ్రౌండ్ మ్యూజిక్ సినిమాకు హైలెట్‌గా ఉంటుందని పేర్కొన్నారు.


సందడి చేస్తున్న చిత్ర నటీనటులు

మానస వారణాసి తెలుగు తెరకు పరిచయం చేస్తున్నామని ఈ చిత్రంలో హీరోయిన్ నటన ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ చిత్రంలో తన మేనమామ మహేష్ బాబు శ్రీకృష్ణుడి పాత్రలో నటించారని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం హీరోయిన్ మానస వారణాసి మాట్లాడుతూ తెలుగులో తాను మొట్టమొదటిగా దేవకీ నందన వాసుదేవ చిత్రంలో హీరోయిన్‌గా పరిచయం అవుతున్నట్లు తెలిపారు. థ్రిల్లర్ సన్నివేశాలు ప్రేక్షకులను అలరిస్తాయని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో చిత్ర నిర్మాత బాలకృష్ణ సోమినేని పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై అలరించిన కూచిపూడి నృత్యాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం దుర్గగుడి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంద్రకీలాద్రిపై నిర్వహించిన కూచిపూడి నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. శ్రీ కృష్ణ మ్యూజిక్ అండ్ డాన్స్ స్కూల్ వరంగల్, హైదరాబాద్ గురువులు కొంపల్లి భ్రమరాంబ శిష్యులు జ్వాలా ముఖి, సుమ నేతృత్వంలో శ్రీ చక్ర రాజ సింహ నాగేశ్వరి, సరస్వతీ స్తుతి, కామాక్షి స్తుతి, పంచశక్తి పేట రూపిని, అఖిలాండేశ్వరి, రామదాసు కీర్తన (జనని భావమే), తరంగం, కొలువై ఉన్నాడే, త్రిపుర సుందరి, ఆంజనేయ అనిరిజ, సూర్యాష్టకమే, మహేశ్వరి మహాకాళి, ఐగిరి నందిని వంటి


శ్రీకీర్తికి ప్రశంసా పత్రం అందజేస్తు ఆలయ డిప్యూటీ ఇఓ రత్నరాజు

కూచిపూడి నృత్యాలు చూపరులను కట్టి పడేశాయి. మల్లం శ్రీకీర్తి, జి.శ్యాంశ్రిత, లక్ష, అమిజ్ఞ రెడ్డి, రిక్షికితశ్రీ, సాయి అచల, రిత్విక, జోస్నిక, రిది చెవ్వ, మాన్వితారావు, మధుశ్రీ, కాత్యాయని, వేదశ్రీ, ఎన్. శ్రీవణ, కుమారి హర్షిత, దీక్షిత, శ్రీ మాలద్య తదితరులు తమ ప్రతిభను కనబర్చారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామా రావు కళాకారులకు ప్రశంస పత్రాలు, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఆలయ డిప్యూటీ ఇఓ యం.రత్నరాజు చిన్నారులను అభినందించారు.

ట్రాక్టరు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - మైలవరం : ట్రక్ ఆటో ట్రాక్టర్‌ను ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం చేకూరుకు చెందిన గైరబోయిన వినోద్ (44) గైరబోయిన తిరుపతయ్య (50)లు వరుసకు తండ్రి కొడుకులవుతారు. వీరు గుంటూరు జిల్లాలో చెనక్కాయలను కొనుగోలు చేసి ట్రక్కు ఆటోలో మైలవరం, తిరువూరు, విసన్నపేట తదితర ప్రాంతాల్లో అమ్ముతుంటారు. ఈ నేపథ్యంలో శుక్రవారం తిరువూరులో శనక్కాయలను అమ్మి మైలవరం వస్తుండగా కొత్తగూడెం గ్రామం జాతీయ రహదారి వద్ద ముందు ఉన్న ట్రాక్టరును ట్రక్ ఆటో ఢీకొంది. సంఘటన స్థలంలోనే వినోద్ మృతి చెందాడు. తిరుపతిరావుకు గాయాలవుగా 108 వాహనంలో మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శనివారం
16 నవంబర్ 2024



నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు



మాట్లాడుతున్న పాలడుగు లక్ష్మణరావు





వివిధ వేషధారణల్లో విద్యార్థులు







వివిధ వేషధారణల్లో విద్యార్థులు











రంగుల హరివిల్లు..!



- రెక్కలు విచ్చుకున్న చిన్నారులు...!!
- కోలాహలంగా అమరావతి బాలోత్సవ్ 7వ పిల్లల పండుగ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిద్ధార్థ అకాడమీ ఆవరణ శుక్రవారం రంగుల హరివిల్లులా దర్శనమిచ్చింది. అమరావతి బాలోత్సవ్ 7వ పిల్లల పండుగ కోలాహలంతో నిండిపోయింది. రకరకాల దుస్తులు, రంగురంగుల అలంకరణతో ఆ ప్రాంగణం ఇంద్ర ధనస్సును ఆవిష్కరించినట్లనిపించింది.! విశాలమైన ప్రాంగణంలో ఎటుచూసినా కోలాహలం నెలకొంది. సాంస్కృతిక పోటీలు, ఏ తరగతి గదిలో చూసినా వకత్వం, రచన, మట్టితో బొమ్మలు, హరికథలు, భారత నాట్యాలు, వినూత్నమైన కళా రూపాల ప్రదర్శన... ఇలా పిల్లలు రెక్కలు విచ్చుకున్న పక్షుల్లా అలా అలా పరుగెడుతుంటే ప్రతి ఒక్కరిలో ఎదో తెలియని అనుభూతి. వయసు మళ్లిన పెద్దలు సైతం వారితో కలిసి కూడా పిల్లల్లా మారి పోయారు. తమ వయస్సును మరిచిపోయారు. సిద్దార్థ అకాడమీ ప్రాంగణంలో మొదటి రోజు కనిపించిన అపురూప దశ్యాలివి. అమరావతి బాలోత్సవ్ అంటే ఏమిటో తెలియని వారంతా, దారిన పోయేవారు కూడా, ఏమిటిది, ఏమిటది, ఒక్కసారిగా ఈ కోలాహలం ఏమిటిది... అంటూ సిద్దార్థ ప్రాంగణంలోకి తరలి రావడం కనిపించింది. వందలాది పాఠశాలల నుంచి వచ్చిన వేలాది మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు, వివిధ పోటీలకు న్యాయ నిర్ణేతలు, వారికి నిరంతరం అన్ని సదుపాయాలు కల్పిస్తున్న వందలాది వాలంటీర్లతో బాలోత్సవ్ పిల్లల పండుగ అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. అరవైకి పైగా ఈవెంట్లతో సాగిన పోటీలు మరో రెండు రోజులపాటు ఉత్సాహంగా సాగనున్నాయి.



విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన అవసరం

- అమరావతి బాలోత్సవంలో సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలపై ఆసక్తి పెంచుకోవాలని, సామాజిక అంశాలను పరిశీలిస్తూ అవగాహన కల్పించుకోవాలని సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు అన్నారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో శుక్రవారం అమరావతి బాలోత్సవం 7వ పిల్లల పండుగ శుక్రవారం ఉత్సాహ పూరిత వాతావరణంలో ప్రారంభమైంది. పాలడుగు ముఖ్య అతిథిగా పాల్గొని బాలోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలోత్సవంతో ఎంతో మంది ప్రతిభ వెలుగులోకి వస్తోందన్నారు. పిల్లల ప్రతిభా ప్రదర్శనకు ఇది చక్కని వేదికగా ఉందన్నారు. విద్యార్థుల్లో అద్భుత మేధస్సు దాగి ఉందని, దానికి వెలికితీయడానికి ఇటువంటి పండుగలు ఎంతగానో దోహదం చేస్తా యన్నారు. అమరావతి బాలోత్సవ్ గౌర వాధ్యక్షులు చలువాది మల్లికార్జునరావు మాట్లాడుతూ సమాజం నుండి పిల్లలు అనేక అంశాలను అవగాహన చేసుకోవాలన్నారు. సామాజిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. అమరావతి బాలోత్సవం కార్యదర్శి రామిశెట్టి కొండలరావు మాట్లాడుతూ నేటి విద్యా విధానం మార్కులు, ర్యాంకుల మయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో ఉన్న సజనాత్మక శక్తిని వెలికితీయాలనే లక్ష్యంతో పిల్లల పండుగు నిర్వహిస్తున్నామని తెలిపారు. చక్కటి ఆలోచనా దక్పథం పెంపొందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. 200 పాఠశాలల నుండి 15 వేల మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారని అన్నారు. పేదలు నివసించే ప్రాంతాల్లో విద్యార్థులకు ఉచ్చితంగా ట్యూషన్ సెంటర్లను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత అధ్యక్షులు ఎస్‌పి.రామరాజు మాట్లాడుతూ పాఠశాల విద్యకు ప్రభుత్వాలు వేల కోట్లు ఖర్చు చేస్తున్నా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే ప్రయత్నం చేయడం లేదన్నారు. ఈకార్యక్ర మంలో క్రిడాయి విజయవాడ అధ్యక్షులు దాసరి రాంబాబు, పివిఆర్ గ్రూప్ మేనేజింగ్ పార్టనర్ తుమ్మల వంశీ, ప్రముఖ ఇంజినీర్ వంగర శ్రీనివాసరావు, బాలోత్సవ్ బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, విద్యాకన్నా, కె.స్వరూపరాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చలువాది మల్లికార్జునరావు



మాట్లాడుతున్న కొండలరావు





















విద్యార్థినీవిద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

















జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం